అధైర్య పడకు నేనున్నా...మునిరాజమ్మతో చంద్రబాబు

ఆమె ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలంటూ కార్యకర్తలకు పిలుపు

రూ. 5 లక్షలు ఆర్థిక సాయం - పార్టీ అండగా ఉంటుందని భరోసా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో ఇటీవల వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడ్డ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని శివనాధపురంకు చెందిన హెూటల్ నిర్వాహకురాలు మునిరాజమ్మ ధైర్యం, తెగువలా ప్రతి కార్యకర్త తయారు కావాలని ఆమెని ఆదర్శంగా తీసుకొని వైకాపాపై పోరా టానికి సిద్ధం కావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తిలో ఇటీవల వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడ్డ శివనాధపురంకు చెందిన హెూటల్ నిర్వాహకు రాలు మునిరాజమ్మ గురించి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తీసుకెళ్లారు. మునిరా జమ్మ శనివారం తెలుగుదేశం బీసీ నాయకులుతో కలిసి మంగళగిరిలో చంద్రబాబును కలిశారు. తనపై జరిగిన దాడి ఘటనను టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు వివరించారు. మునిరాజమ్మ సమస్యను విన్న చంద్రబాబు నాయుడు వైకాపా దాడులకు బెదరకుండా పోరాడుతున్న ఆమెని ఈ సందర్భంగా అభినం దించారు. టీడీపీ అండగా ఉంటుందని స్పష్టంచేశారు. అనంతరం ఆమెకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల వీరికి బొజ్జల బృందమ్మ తక్షణ సహాయం గా 20000 రూపాయలు అందించి వారిని అక్రమ కేసుల నుంచి తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ, శ్రీకాళహస్తి మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్, తెలుగు యువత నాయకుడు వినయ్, పార్లమెంట్ మహిళా తిరుపతిఅధ్యక్షురాలు చక్రాల ఉష, ఎస్టి సెల్ నాయకుడు సుబ్బయ్య, అక్కుర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పూణే మెట్రోప్రాజెక్ట్-3 కు అల్‌స్టోమ్‌మెట్రో రైళ్లు

శ్రీసిటీ ప్లాంట్‌లో లాంఛనంగా ఉత్పత్తి ప్రారంభం

విశాలాంధ్ర -సత్యవేడు: ప్రయాణసాధనాలతయారీ రంగంలో అగ్రగామిగాఉన్నశ్రీసిటీలోని అల్‌స్టోమ్‌ట్రాన్స్ పోర్ట్ఇండియా లిమిటెడ్,పూణేమెట్రోప్రాజెక్ట్ -3కోసం మెట్రోరైళ్లనుసరఫరాచేసేందుకు ఆర్డర్‌పొందింది. దీనికో సంశుక్రవారంశ్రీసిటీఫాక్టరీలోలాంచనంగాఉత్పత్తి ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పుణేలో బాలేవాడి మీదగారాజీవ్‌గాంధీఇన్ఫోటెక్‌పార్క్‌ను శివాజీనగర్ కు కలుపుతుంది. త్వరలో అల్‌స్టోమ్ 'మేడ్‌శ్రీసిటీ'మెట్రోరైళ్ళుఈమార్గంలోపరుగులుతీస్తాయి. 23స్టేషన్లతోకూడిన23. 3కి. మీఈకారిడార్, కొత్తమెట్రోరైల్‌పాలసీప్రకారంభా రతదేశంలో మొట్ట మొదటిమెట్రోప్రాజెక్ట్. ఈప్రాజెక్ట్‌కోసం 3 పెట్టెలతో కూడిన 66 మెట్రో రైళ్లను ఆల్‌స్టోమ్ తయారుచేస్తుంది. ఇప్పటికే పుణేలో 1-2 ప్రాజెక్ట్ లలోభాగంగా మెట్రో రైళ్లు, ఇతర యంత్రపరికరాలు సరఫరాచేసినఆల్స్టాంకు,పూణేనగరంలోఇది3వప్రాజెక్ట్. ఈప్రాజెక్ట్‌డెవలపర్‌అయిన పూణేసిటీమెట్రోరైల్‌లిమిటెడ్ (పిఐటిసిఎంఆర్‌ఎల్)చీఫ్‌ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ అలోక్‌కపూర్ లాంఛనంగా పూజా కార్యక్రమాన్నినిర్వహించి, శ్రీసిటీలో మెట్రోరైళ్లఉత్పత్తినిప్రారంభించారు. పూణేమెట్రోలైన్3ప్రాజెక్ట్ 'మేక్ఇన ఇండియా'చొరవకు ఆదర్శవం తమైనఉదాహరణఅని, ప్రధాని నరేంద్రమోదీఆత్మనిర్భర్‌భారత్'విధానాన్ని ఇది బలోపేతం చేస్తుందనడంలోమాకు ఎలాంటిసందేహం లేదని అన్నారు. పిఐటిసిఎంఆర్‌ఎల్ డైరెక్టర్‌నేహాపండిట్, పిఐటిసిఎంఆర్‌ఎల్‌బిజినెస్ సిస్టమ్స్ హెడ్‌ఎల్. ఎన్.ప్రసాద్, మేనేజింగ్‌డైరెక్టర్‌అనిల్ కుమార్‌సైనీ ,ఆల్‌స్టోమ్‌ట్రాన్స్‌పోర్ట్ఇండియాఅధికారులు ఈకార్య క్రమంలో పాల్గొన్నారు. మరోమైలురాయిని దాటినందుకు ఆల్‌స్టోమ్‌బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలుపుతూ, పూణే ప్రాజెక్ట్'మేడ్‌ఎట్‌శ్రీసిటీ'రైళ్లుత్వరలో అందు బాటు లోకిరానుండడం ఆల్‌స్టోమ్‌మరియుశ్రీసిటీకిసం తోషకరమైన సందర్భంఅనిఅన్నారు .కాగా ,దేశంలో నివివిధ మెట్రోప్రాజెక్టులకే కాకుండావిదేశాల్లోనిప్రాజెక్టులకుకూడా ఆల్స్టామ్‌ప్రధాన చిరునా మాగామారింది. ఈ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 480 రైళ్లనుకలిగివుంది .చెన్నై(ఫేజ్1-2 మరియు విస్తరణ (ప్రాజెక్ట్), కొచ్చి, లక్నో, ముంబై వంటి దేశీయ మెట్రోప్రాజెక్టులతో పాటుఆస్ట్రేలియా, కెనడాలకుఇక్కడి మెట్రో రైళ్ల సరఫరా జరిగాయి.

ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్ గెలుపుకై టిడిపి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ తూర్పు రాయలసీమ (ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా పోటీచేయుచున్న కంచర్ల శ్రీకాంత్ గెలుపుకై శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టిడిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ తూర్పు రాయలసీమ (ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా పోటీచేయుచున్న కంచర్ల శ్రీకాంత్ ని గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ నెల 13వ తేదిన జరగబోవు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ అమూల్యమైన మొదటి ప్రాధ్యానత ఓటు -1 వేసి, వేయించి ఆశీర్వదించ వలసిందిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో బూత్ ఇంచార్జి ఇందిరా పవర్, యూనిట్ ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత, నూట ఇరవైకి ఒకరు ఇంచార్జి భరత్, రమేష్, పూల శేఖర్, నున్న అనూష తదితరులు పాల్గొన్నారు.

మాతంగిశ్వరస్వామి ఆలయంలో కన్నుల పండుగగా శని ప్రదోష పూజలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీమరకతవల్లి సమేత మాతంగిశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు కనులు పండుగగా జరిగింది. ప్రదోష పూజల్లో భాగంగా ఆలయంలో నందీశ్వరునికి శనిత్రయోదశి పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్ర శర్మ శివాలయం గర్భగుడి ఎదురుగా కొలువుతీరిన నందీశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగానే నందీశ్వరునికి పాలు,పెరుగు, కదంబంపొడి,నిమ్మరసం,తేనె,కొబ్బరి నీళ్లు,గంధం, పంచామృత తదితర పూజ ద్రవ్యాలతో అభిషేకం జరిగింది. తదనంతరం నందీశ్వరునికి వివిధ పుష్పాలతో అలంకరించిన అనంతరం నందీశ్వరునికి ప్రసాదాలను నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తుల శివన్నమస్మ రాలు,వేదోచరణలమధ్య ఆలయ అర్చకులు చంద్రశర్మ నందీశ్వరునికి మహాహారతి ఇచ్చారు. శనివారం జరిగిన శనిప్రదోష పూజా కార్యక్రమాలకు సత్యవేడు పట్టణంలోని జయచంద్ ఉభయధాలుగా వ్యవహరించారు. పట్టణంలోని భక్తులే గాక ఇతర గ్రామాల నుంచి కూడా అనేకమంది భక్తులు శని ప్రదోష పూజలో పాల్గొని నందీశ్వరునికి పూజలో నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఏప్రిల్ 3 నుండి 18 వరకు

ఎస్.ఎస్.సి.పబ్లిక్ పరీక్షలు

పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న 28412 అభ్యర్థులు,152 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ అభ్యర్థులు 3879: డి ఆర్ ఓ

విశాలాంధ్ర - తిరుపతి : ఏప్రిల్ 3 నుండి 18 వరకు ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయని, జిల్లాలో 152 పరీక్షా కేంద్రాల్లో 28412 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి వారి చాంబర్లో జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ తిరుపతి కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత జరగనున్న మొట్ట మొదటి సారిగా పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలు నిర్వహణ జరుగుతోందని వీటిని పగడ్బందీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని అన్నారు. పదవ తరగతి పరీక్ష పత్రాలు ఎస్వీయూ క్యాంపస్ పాఠశాల, బాలాజీ నగర్ కాలనీ తిరుపతి లో స్ట్రాంగ్ రూమ్ లో ఈ నెల 19 నాటి నుండి భద్రవరచడం జరుగుతుందని, ఇదే క్యాంపస్ లో స్పాట్ వ్యాలుయేషన్ ఉంటుందని తగినంత బందోబస్తు ఉండాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఉప తహసిల్దారులతో 6 ఫ్లయింగ్ స్క్వాడ్ల ఏర్పాటు ఉంటుందని, ఏపీఎస్ఆర్టీసీ పదవ తరగతి హాల్ టికెట్ కలిగిన విద్యార్థులను ఉచితంగా పరీక్ష కేంద్రాలకు వెళ్లే విధంగా నిబంధనల మేరకు అనుమతించాలని అన్నారు. వైద్య శాఖ పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాల ఏర్పాటు ఓ ఆర్ ఎస్ స్యాచెట్ లు తదితర మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటి వసతి శానిటేషన్ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పబ్లిక్ ఎగ్జామ్స్ కూడా జరగనున్నాయని, ఎస్.ఎస్.సి 7 సెంటర్లలో ఇంటర్మీడియట్ 11 సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి 1382 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ 2497 మంది విద్యార్థులు హాజరుకానున్నారని అన్నారు. పదవ తరగతికి సంబంధించి రెగ్యులర్ విద్యార్థులకు ఉదయం 9:30 గం. నుండి ప్రారంభం అయ్యి మధ్యాహ్నం 12.45 గం ల వరకు పరీక్షల నిర్వహణ, అలాగే ఓపెన్ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారివి.శేఖర్,ప్రభుత్వపరీక్షల సహాయ కమిషనర్ ఆనంద రెడ్డి, తిరుపతి అదనపు మునిసిపల్ కమిషనర్ సునీత, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, ఖజానా శాఖ అధికారి ప్రసాద్, ఏపీ ఎస్పిడిసియెల్ డి.ఈ శ్రీనివాసులు, పోలీస్ శాఖ నుండి ప్రజా రవాణా శాఖ అధికారులు నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం నుండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా మునేంద్ర, సర్దార్ శివ

విశాలాంధ్ర - గూడూరు : ఆంధ్ర ప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గూడూరు పట్టణంలోని డాక్టర్ సీఆర్. రెడ్డి విశ్రాంత ఉద్యోగుల భవనంలో వీధి విక్రయదారుల మహాసభలు నిర్వహించారు. రెండవ రోజు సాయంత్రం వీధి విక్రయదారుల ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షులుగా కే . రాధాకృష్ణ, అధ్యక్షులుగా మునేంద్ర, ప్రధాన కార్యదర్శిగా సర్దార్ శివ, కోశాధికారిగా డి సరిత, ఉపాధ్యక్షులుగా ముద్దు కృష్ణ (చంద్రగిరి), తరుణ్ (సత్యవేడు), నజీర్ (పుత్తూరు), సహాయ కార్యదర్శులుగా ఎం. శ్రీనివాసులు (తిరుపతి), మణి (సూళ్లూరుపేట), పి.మురళి (శ్రీకాళహస్తి), చాంద్ భాషా (గూడూరు) వీరితోపాటు ఎనిమిది మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు సాగించాలి

విశాలాంధ్ర - గూడూరు : ఆంధ్ర ప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గూడూరు పట్టణం, విశ్రాంతి ఉద్యోగుల భవనంలో తిరుపతి జిల్లా చిరు వ్యాపారుల ప్రథమ మహాసభలు నిర్వహించారు. శనివారం మహాసభల ముగింపు సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడారు. చిరు వ్యాపారుల నుండి గేట్ వసూళ్లను పూర్తిగా నిషేధించాలన్నారు. మునిసిపల్, పోలీసుల నుండి రక్షణ కల్పించాలన్నారు. గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాలన్నారు. స్వనిధి రుణాలు రూ. 50 వేలు మంజూరు చేయాలన్నారు. జన సంచారం ఉన్న ప్రదేశాలలో మౌలిక సదుపాయాలతో కూడిన వెండింగ్ జోన్లు నిర్మించాలన్నారు. నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్లలో షాపులు కేటాయించాలన్నారు. తిరుపతి, కాళహస్తి, గూడూరు పట్టణాలలో నైట్ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల టౌన్ వెండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం వీధి వ్యాపారులు రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వీధి వ్యాపారుల న్యాయ పోరాటానికి ఏఐటియుసి అండగా ఉంటుందన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని విమర్శిస్తే ఊరుకోం : ఎంపీపీ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: నారా లోకేష్ నీవు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తే ఊరుకోమని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్, జడ్పిటిసి తరిగొండ మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నీవు చేస్తున్న యువ గళం పాదయాత్రలో దారి పొడవునా మంత్రి చేసిన అభివృద్ధి నీకు కనపడలేదా? శుక్ర వారం ,శనివారం రెండు రోజులు నీవు నిర్వహించిన యువ గళం పాదయాత్రలో స్థానిక నాయకులు లేకుండా బయట ప్రాంతాల నుంచి పిలుచుకొని వచ్చి సభా సమావేశాలు నిర్వహించిన నాయకుడు నీవు నీవు మా మంత్రిని మాట్లాడడం సమంజసం కాదు అని వారు అన్నారు. మంత్రి సారథ్యంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని మాటలు మాట్లాడుతున్నావని చిన్నా పెద్ద గౌరవం లేకుండా సంబోధించడం మంచిది కాదని అన్నారు. నీవు పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కల్లూరు జామియామసీదుకు రూ 18 లక్షలు ఇవ్వమని కలెక్టర్ కు చెప్పిన మాట నిలుపుకోలేని నీవు మా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రానేకుండా చేశారని అబద్ధపు మాటలు చెప్పి మీటింగ్ లు నిర్వహించుకుని వెళ్తే సరిపోతుందనుకున్నావా నారాలోకేష్ . నీవు నిర్వహించిన మైనార్టీ సదస్సుకు 100 మంది కూడా హాజరు కాలేదు. మంత్రిపై మైనార్టీలకు అబద్ధాలు చెప్పడం తగదని అన్నారు. పి పి పి అంటే పుంగనూరు పెద్దిరెడ్డి పుణ్యం అర్థమని తెలుసుకో నారా లోకేష్. గ్రామాలలో త్రాగునీరు రోడ్లు మౌలిక వసతులు ఉన్న అభివృద్ధి కనబడలేదని చెప్పడం తప్పని అన్నారు. ప్రతి సంవత్సరం మంత్రి ముస్లిం మైనార్టీలు నిర్వహించే రంజాన్ పండగలకు ఇఫ్తార్ విందు ఇస్తారని మీ నాన్న నారా చంద్రబాబునాయుడు 14 సంవత్సరాల అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఇచ్చారా? మైనార్టీలకు 14 సంవత్సరాల పాలనలో రూ పది రూపాయలు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. నారా లోకేష్ నీవు నిర్వహించిన యువ గళం పాదయాత్రలో టిడిపి కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం పోయిందని నీవల్ల వైసిపి పార్టీకి బలం చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాషా, సర్పంచులు ఎస్. ఏ షూకూర్, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీ దామోదర్, ఉమాదేవి గంగయ్య, బడిగనేని సరస్వతి వెంకటరమణ ఎంపిటిసిలు రెడ్డి అహ్మద్, మంజుల మునస్వామి, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షౌకత్, సంపంగుల వెంకటరమణ, బడిగనేనిమునీశ్వర , కొండా మురళి, ఎన్ .ఎస్ కిషోర్, శివ,ఆనంద,కలాం, ఆరంగం వంశీకృష్ణ, బాలకృష్ణమూర్తి,రాజమూర్తి,సాజిద్,ప్రసాద్ ,ఫయాజ్, న్యాంతుల్లా, అల్తాఫ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీఆర్‌సీ సేవలు అభినందనీయం

-జాయింట్ కలెక్టరు డీకే బాలాజీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను సేవలు అభినందనీయమని తిరుపతి జాయింట్ కలెక్టరు డీకే బాలాజీ అన్నారు. తిరుపతి కలెక్టరేట్ లో శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ నెల 15న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న ప్రపంచ వినియోదారుల హక్కుల దినోత్సవం గోడ పత్రికలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. వినియోగదారుల హక్కులను కాపాడటానికి... వారికి న్యాయం చేయడానికి ముఖ్యంగా యువత ముందుకు రావడం అభినందనీయన్నారు. ఈ హక్కుల కమిషను సభ్యులు చేస్తున్న సేవలకు ప్రభుత్వ యంత్రాంగం కూడా సహకారం అందిస్తుందన్నారు. సమాజ సేవ చేస్తున్న జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీఆర్ సీ ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, అబ్జర్వర్ వెంకటేష్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి జిల్లా చైర్మన్ సుజిత్ శంక ర్ రెడ్డి ,సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పర్యావరణహిత కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి: డా.సమీర్ శర్మ

విశాలాంధ - తిరుపతి : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల వైద్య పరీక్షలు జరపాలని గుర్తించిన రక్తహీనత వారికి ఐరన్ (ఐ ఎఫ్ ఎ) మాత్రలు, అదనపు పౌష్టిక ఆహారం తప్పనిసరి అందించాలని, పర్యావరణహిత కార్యక్రమాలపై కలెక్టర్ లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని చైర్మన్ , ఎ.పి. కాలుష్య నియంత్రణ మండలి మరియు ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా.సమీర్ శర్మ అన్నారు. శనివారం ఉదయం స్థానిక శ్రీపద్మావతి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వారితో కలిసి చైర్మన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన అనుబంధ శాఖలతో, పర్యావరణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ జిల్లాలో 0 -5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు తక్కువ ఉందని, 10-19 వయస్సు గల వారిలో రక్తహీనత 98376 మంది ఉన్నారని ఇందులో 15 వేలకు పైగా మాడరేట్, 77 వేలకు పైగా మైనర్ గా రక్తహీనత నమోదు ఉందని తరచూ పర్యవేక్షణ జరిపి తగ్గిస్తున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు సంబంధించి 4250 మంది మాడరేట్, మైల్డ్ రక్తహీనతలో ఉన్నారని తరచూ పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నాయుడుపేట గురుకుల పాఠశాల పర్యటనలో గత మూడు నెలలకు ముందు 650 మంది విద్యార్థులు ఉంటె వైద్య పరీక్షల్లో 640 మందికి రక్తహీనత నమోదు అయిందని చర్యలు చేపట్టి అదనపు పౌష్టిక ఆహారంగా చిక్కీలు, గుడ్లు, పాలు వంటివి అందించి రెండు మాసాలలో పూర్తి స్థాయిలో 10 మందికి మినహా రక్తహీనత నుండి బయటపడేలా చేయగలిగామని వివరించారు. పర్యావరానికి సంబంధించి తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. చైర్మన్ మాట్లాడుతూ రక్తహీనత గుర్తించిన పిల్లలను తప్పనిసరిగా అదనపు పౌష్టిక ఆహారం అందించి బయటపడేలా చేయాలని, మొదట సచివాలయ స్థాయిలో 100 కు పైగా నమోదు అయిన పిల్లలను గుర్తించి తగ్గించగలిగితే త్వరగా లక్ష్యాలను సాధించిన వారమవుతామని అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా 0-5 చిన్న పిల్లల ఆధార్ నమోదుకు ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేసి నమోదు చేయగలిగితే వీరు కూడా వైద్య పరీక్షలకు అనుసంధానం కాగలుగుతారని అన్నారు. ప్రతి పాఠశాలలో రక్తహీనత గుర్తించిన పిల్లలకు ఐ ఎఫ్ ఎ మాత్రలతో పాటు అదనపు పౌష్టిక ఆహారం అందించాలని ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి అధిక రక్తహీనత కలిగిన వారిని మాడరేట్ కు మాడరేట్ లో ఉన్న వారిని మైల్డ్ కు, మైల్డ్ లో ఉన్నవారిని పూర్తి స్థాయిలో రక్తహీనత లేకుండా ఇలా మూడు స్టేజిలలో చర్యలు చేపట్టి లక్ష్యాలను సాధించాలని సూచించారు. పర్యావరణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు 40, 81 కచ్చితంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యామ్నాయం కల్పించి తయారీ పరిశ్రమలపై , డీలర్ల పై దృష్టి పెట్టి నిషేదానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ క్యారీ బాగులు వాడకంలో తప్పనిసరి 120 మైక్రాన్స్ వుండాలని సూచించారు. ఈ - వేస్ట్ మేనేజ్ మెంట్ పంచాయితీ , మునిసిపల్ తరచూ రీసైక్లింగ్ మానిటర్ , రీయూజ్ వుండాలని మెడికల్ వేస్ట్ పై దృష్టి పెట్టాలని అన్నారు. పరిశ్రమలు వాడిన నీటిని వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుతో పరిశ్రమల్లో పచ్చదనం పెంపు కు వాడాలని , భూగర్భ జల వినియోగం తగ్గాలని అన్నారు. బ్యారటీ వేస్ట్ కు వాహనాలకు సంబంధించి రీ ఫ్లేస్ వున్నందున వినియోగం చేయడం జరుగుతుందని, హెూమ్ యూజ్ చిన్న, లితియం బ్యాటరీల సేకరణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. కాలుష్య నియంత్రణ కోసం వాతావరణ నిర్ధారణ ఎల్.ఇ.డి. బోర్డులు, అనలైజ్ మీటర్లు ఏర్పాటుతో 2 తగ్గింపుకు చేపట్టాల్సిన చర్యలు, మురుగునీటి ట్రీట్ మెంట్ ప్లాంట్స్ వినియోగంతో ఆనీటిని తిరిగి పరిశ్రమలకు వాడటం, చెరువులు, గుంటలు, సిగ్నల్స్ వద్ద పచ్చదనంతో పార్కుల ఏర్పాటు చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తరచూ పర్యావరణ సంస్థ పై సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కె.వి.రావు, ఎం.డి.ఎం.ప్రసాద్ , నరేంద్ర బాబు , మదన్ మోహన్, జిల్లా ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ , ఆర్.ఐ.ఓ. రమేష్ , డి.ఎం.హెచ్.ఓ .శ్రీహరి, పి డి , ఐసిడిఎస్ జయలక్ష్మి, డి.ఎల్.డి.ఓ. సుశీలాదేవి, గూడూరు డి ఎల్ పి ఓ వాణి, వైద్య అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్కులు వితరణ

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం పాళెం ప్రాథమిక పాఠశాలకు వాటర్ షెడ్డు తరపున డెస్కులు అందజేసినట్లు ఎంఈఓ సిద్దరామయ్య తెలిపారు. పాఠశాలకు శనివారం డెస్క్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ, జేఈ తేజస్విని, టి ఏ షబ్బీర్ అలీ , దొరై రాజ్ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో భోజనం పంపిణీ



విశాలాంధ్ర - గూడూరు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ సభ్యులు డాక్టర్ బి.శ్యామసుందరరావు దాతృత్వంతో శనివారం గూడూరు పట్టణం గమళ్లపాలెంలో ఉన్న ఓం సాయిరామ్ ఛారిటబుల్ ట్రస్ట్ వసతి గృహంలోని వృద్ధులకు మధ్యాహ్నం భోజనం, స్వీట్స్ ను అందించారు. ఈ కార్యక్రమానికి మానవత అధ్యక్షుడు కలికి జనార్ధన్ రెడ్డి, మానవత చైర్మన్ రోటేరియన్ బి.దశరథరామి రెడ్డి,దాత మయూరి శ్యామ్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు హాజరైనారు.

ఘనంగా విఎస్ఆర్ 14వ వార్షికోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణ పరిధిలోని విఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వార్షికోత్సవ వేడుకలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. అదేవిధంగా ఇంత చక్కటి వాతావరణంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు జీవితంలో ముందుకు వెళ్లడం కోసం మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని తద్వారా తమ జీవితంలో సమాజం కోసం కొంతైనా పని చేయాలని ఆకాంక్షించారు. మరొక అతిథిగా విచ్చేసిన సీనియర్ రొటేరియన్ పిడిజి బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ విఎస్ఆర్ పాఠశాల చాలా వినూత్నమైన కార్యక్రమాలు చేస్తుందని, వీఎస్ఆర్ పాఠశాల కార్యక్రమాలు తాను రోజు చూస్తానని, విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాలలో ముందుకెళ్లేందుకు తగినటువంటి శిక్షణ ఈ పాఠశాలలో ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ మాట్లాడుతూ కష్టపడితే కచ్చితంగా ప్రతిఫలం ఉంటుందని నేటి సమాజ ంలో అనుగుణంగా తల్లిదండ్రుల విద్యార్థుల మీద బాధ్యతగా వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఉప విద్యాశాఖ అధికారి యు. శివప్రకాశ్ రెడ్డి గారు, గూడూరు పాఠశాల డైరెక్టర్ బాలకృష్ణ రాజు, కరస్పాండెంట్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు శాంత కుమార్, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దగా పడుతున్న దళితులు

రాజకీయ పార్టీలకు వీరు ఓటు బ్యాంకు మాత్రమే - నామినేటెడ్ పదవులు నోచుకోని వైనం

విశాలాంధ్ర-తొట్టంబేడు : ఏదైనా ఒక కులం సమాజంలో మనుగడ సాధించాలంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలి. ఈ రంగాల్లో అభివృద్ధి చెందని కులం చరిత్ర అనే కాలగర్భంలో కలసి పోతుంది. ఇది చరిత్ర చెప్పిన సత్యం. సమాజం విస్మరించబడిన వర్గాల విషయంలో ఇదే జరుగు తోంది. ఇలా విస్మరించడిన వారిలో దళితులు ముందు వరుసలో ఉన్నారు. రాజకీయ పార్టీలు దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. నేతలకు రక్షణ కావాలన్నా... కొట్టాలన్నా... తిట్టాలన్నా... పోలింగ్ బూతు వద్ద నిలబడాలన్నా దళితులే ముందుండాలి. ఇంత చేసే దళితులకు రాజకీయ ప్రాధాన్యత మాత్రం ఇవ్వడం లేదు. నామినేటెడ్ పోస్టుల విషయంలో మరింత అన్యాయం జరుగుతోంది. అందుకే దళితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. రాజకీయ పార్టీల్లో దళితులకు జరుగుతున్న అన్యాయం గురించి కథలు కథలుగా చెబుతున్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన అగ్రకుల పార్టీలు తమను విస్మరిస్తు న్నాయని వారు ఆవేదన చెందుతున్నారు. దళితులకు ఏమేరకు సామాజిక న్యాయం జరుగుతోందో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశీలిద్దాం. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో దళిత సామాజిక వర్గం సుమారు 35వేలు మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో రాజకీయ పార్టీల జయాప జయాలను శాసించగలిగే స్థితిలో వీరు ఉన్నారు. ఇంత కీలకమైన ఓటు బ్యాంకు ఉన్న దళితులకు ఇక్కడ సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మిగులుతోంది. ఎన్నికల సమయంలో దళితుల సంక్షేమమే తయ ధ్యేయమని వాగ్దానాలు గుప్పిస్తారు. అధికారంలోకి వచ్చాక వీరి సంక్షేమం గాలికి వదిలేయడం ఆనవా యితీగా మారుతోంది. స్థానిక సంస్థల్లో వీరికి ఇచ్చే రిజర్వేషన్లు తప్ప... ప్రత్యేకంగా రాజకీయ గుర్తింపు ఇచ్చే పార్టీలు కనిపించడం లేదు. ఇలా చూస్తే ప్రస్తుతం దళితులకు శ్రీకాళహస్తి ఎంపీపీ పదవి, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో జడ్పీటీసీ పదవి కేటాయించారు. వీరికి పేరుకే పదవి. అధికారం మొత్తం ఆధిపత్య కులాల చేతుల్లోనే ఉంటుంది. శ్రీకాళహస్తిలో మాత్రమే కాదండోయ్. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ఇదే దుస్థితి. ఇటీవల తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో దళిత జడ్పీటీసీకి జరిగిన అవమానమే ఇందుకు నిదర్శనం. శ్రీకాళహస్తిలో కొన్ని రాజకీయ పార్టీలు దళితులను 'యూజ్ అండ్ త్రో' పద్ధతిలో వినియోగించుకుంటున్నాయనే విమర్శ బలంగా ఉంది. ఒక చిన్న ఉదాహరణ పరిశీలిద్దాం. శ్రీకాళహస్తిలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి రాజకీయాలపై మక్కువతో పదేళ్ల కిందట తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆర్థికంగా ఆయన స్థితిమంతుడు కావడంతో తిరుపతి పార్లమెంటరీ నుంచి పోటీ చేయాలని ఆశించాడు. ఇందుకోసం ఓ రాజకీయ పార్టీలో చేరాడు. ఆ పార్టీలో చాలా క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అయితే ఆయనకు 2014లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వలేదు. ఈ కారణంగా ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో పురపాలక ఎన్నికల్లో కౌన్సిలరుగా పోటీ చేశారు. పురపాలక సంఘంలో వైస్ ఛైర్మన్ పదవి ఆశించారు. అయితే అప్పట్లో ఆ పార్టీకి తగినంత మెజార్టీ రాక పోవడంతో ఆయన సాధారణ కౌన్సిలరుగానే మిగిలి పోవాల్సి వచ్చింది. ఆ తరువాత ఆయన ఉండే రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఇంతవరకు ఆయనకు సరైన పదవి ఇవ్వలేదు. అంతేకాదండోయ్... దళితుల్లో కీలక నేత అయిన ఆయనకు ప్రస్తుతం సరైన గుర్తింపు కూడా లేదనే ప్రచారం ఉంది. కీలక నేతలకే ఇలా ఉంటే... సాధారణ కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. దళితులు రాజకీయ వివక్షకు ఇంకా గురవుతూనే ఉన్నారని చెప్పడానికి ఇదొక చిన్న ఉదాహరణ మాత్రమే. ఇలా రాజకీయ వివక్షకు గురవుతున్న దళిత నేతలు చాలా మందే ఉన్నారు. ఆదిపత్య కులాల చేతిలో ఆయుధంగా 'అట్రాసిటీ' చట్టందళితుల రక్షణ కోసం పెట్టిన అట్రాసిటీ చట్టం ఆధిపత్య కులాల చేతిలో ఆయుధంగా మారింది. రాజకీయ పార్టీల నేతలు తమ ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడం కోసం... లొంగ దీసుకోవడం కోసం దళితులను అడ్డంగా పెట్టుకుని ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అనే చట్టం ఆయుధంగా వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ చట్టం చాలా దుర్వినియోగం అవుతోందనే విమర్శ కూడా బలంగా ఉంది. ఇందుకు కారణం రాజకీయ పార్టీల నేతలు ఆధిపత్యం కోసం పడే ఆరాటం. ఫలితంగా దళితులు సమిధలు అవుతున్నారు. ఏదీ నాటి పోరాట పటిమ...?దళితుల్లో ఇటీవల కాలంలో పోరాట పటిమ కూడా తగ్గుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో దళితులకు ఏమైనా అన్యాయం జరిగితే రాజకీయ పార్టీలకు అతీతంగా రోడ్లపైకి వచ్చి పోరాటం చేసేవారు. అయితే నేడు రాజకీయ పార్టీల నేతల వద్ద ఉంటూ తమ సామాజిక వర్గానికి న్యాయం చేసుకోలేని దుస్థితికి దళితులు నెట్టబడ్డారు. రాజకీయ పరిస్థితుల కారణంగా అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేయలేని పరిస్థితికి వారు నేడు నెట్టబడ్డారు. ఇందుకు కారణం వారిలో ఐక్యత కొరవడటం. రాజకీయ పార్టీల నేతలు తమ స్వార్థం కోసం ఎస్సీ కులాల మధ్యే చిచ్చు పెడుతూ వారి పబ్బం గడుపుకుంటున్నారు. దళితులకు రాజకీయ పదవులు ఏవీ..?శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితులకు రాజకీయ పదవులు మాటలకే పరిమితం అవుతున్నాయి. కీలక రాజకీయ పార్టీల్లో ఎవరూ కూడా దళితులకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదు. మండలాల అధ్యక్షులు పదవుల్లో ఎవరూ దళితులు లేరు. ఆధిపత్య కులాల వారే ఈ పదవుల్లో ఉన్నారు. ఇక శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి ఏనాడూ దళితులకు ఇవ్వలేదు. ఈ పదవి ఎప్పుడూ పలుకుబడి ఉన్న వారికే దక్కుతోంది. ఇక శ్రీకాళహస్తి, తొట్టంబేడు మార్కెట్ యార్డు చైర్మన్ల పదవి కూడా దళితులకు ఇంతవరకు ఇవ్వలేదు. కాంగ్రెస్ హయాంలో శ్రీకాళహస్తి మండలానికి చెందిన దళిత యువనేత ఒకరు ఈ పదవి ఆశించారు. అయితే చివరకు ఆయనకూ నిరాశే మిగిలింది. టీడీపీ వారు కానీ... వైసీపీ వారు కానీ దళితులకు ఈ నామినేటెడ్ పదవి ఇవ్వలేదు. ఇక కాపుగున్నేరి, తంగేళ్లపాళెం సింగిల్ విండో అధ్యక్ష పదవులు కూడా దళితులకు ఏనాడూ దక్కలేదు. ఈ చైర్మన్ పదవులు ఎపుడూ ఆధిపత్య కులాల వారికే దక్కుతున్నాయి. శ్రీకాళహస్తి పురపాలక సంఘం అధ్యక్ష పదవి కూడా ఇంతవరకు ఏనాడూ దళితులకు దక్కలేదు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన దళితులకు జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టులు ఇచ్చిన దాఖలాలు లేవు. దళితుల్లో చైతన్యం రాకపోతే భవిష్యత్తులో కూడా వీరు ఇప్పటిలాగే రాజకీయ వివక్షకు గురి కావాల్సి ఉంటుంది. అందుకు దళితులకు సామాజిక, రాజకీయ న్యాయం జరగాలంటే వారంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేయాలి. దళిత సంఘాలు, ఆ వర్గ మేధావులు ఇందులో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

కలసి ఉన్న చోట వర్గీకరణ తీసుకురావద్దు

-అభివృద్ధి పదంలో ఆధి ఆంధ్రవాడలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: మాల-మాదిగలు అన్నదమ్ములా కలిసి ఉన్నచోట వర్గీకరణ తీసుకు రావద్దని, నియోజకవర్గంలో అందరూ ఒక్కటే నని ఏఎంసీ వైస్ చైర్మన్ మంగళిగిరి గోపి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఈదువారిపల్లి ఏపీ డబ్ల్యూలో గ్రామ పెద్దలతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లా లోగానీ, నియోజకవర్గంలో కానీ ఎక్కడా మాదిగ-మాలలు అన్న తారతమ్యం రాకుండా అందరూ ఒక్కటై కలసి ఉన్నామని అన్నారు. కృష్ణా జిల్లా నుంచి ఈదువారిపల్లి కోడలుగా వచ్చిన కంటిపులి కరుణశ్రీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి సర్పంచ్ గెలిపించుకున్నారని, అయితే సర్పంచ్గా గెలిచినప్పటి నుంచి కులాల మధ్య చిచ్చు పెడుతూ 'గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికొదిలేయడం జరిగిందని ఆరోపించారు. సర్పంచ్ గా అవకాశాన్ని కల్పించిన మంత్రి కుటుంబం పై, వారి కుమార్తె వైఎస్సార్సీపీ మహిళా నాయకురాలుపై విమర్శలు చేయడం మంచిది కాదని అన్నారు. ఏఎంసీ వైఎస్ చైర్మన్ పదవిని మాదిగలకు ఇచ్చిన ఘనత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికే దక్కుతుందన్నారు. అలాంటి కుటుంబంపై ఆది- ఆంధ్రులను తొక్కెస్తున్నారని కృష్ణాజిల్లాలో చేరుకుని సామాజిక మాధ్యమాల ద్వారా విమర్శలకు దిగడం మంచిది కాదని హెచ్చరించారు. పంచాయతీ ప్రథమ పౌరురాలిగా గ్రామాలు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన సర్పంచ్ అందుబాటులో లేకుండా ప్రతి ఒక్కరిని పేరు పేరున పలకరిస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఉప ముఖ్యమంత్రి కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకో బోమని ఈదువారిపల్లి గ్రామ పెద్దలు హెచ్చరించారు. గ్రామానికి స్మశానవాటిక ఏర్పాటుకు మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని గుర్తు చేశారు. కంటిపులి జనార్ధన్ జిల్లా వైద్యాధికారిగా చేసిన సేవలను గిర్తించే కరుణశ్రీని సర్పంచ్ గెలిపించామని ఆమె మా ఆశయాలను తుంగలో తొక్కి దళితులకు పెద్ద దిక్కైన ఉప మంత్రిని విమర్శలు చేస్తున్నారని అలాంటి వాటికి స్వస్థి చెప్పక పోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదువారిపల్లి గ్రామ పెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు 'పలువురు ఉన్నారు. గ్రామస్తులతో కలసి సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ వైస్ చైర్మన్.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తోంది

విశాలాంధ్ర - కార్వేటినగరం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తోందని జిల్లా కామన్ ఎగ్జామి నేషన్ కార్యదర్శి కే. హేమారెడ్డి అన్నారు. శనివారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కత్తెరపల్లి ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఈబీ కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలగడంతో పాటు ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే క్రీడల్లో ఖోఖో, కబ్బడి, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిన్ ఉంటాయని. ఆశక్తికలిగిన విద్యార్థులు పాల్గొన వచ్చన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఈ మురళీకృష్ణ.ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి. విశ్వనాథ్. నారాయణ. మోహనమురళీ, సుజల, చలపతిరావు, శ్రీనివాసులు, భీమారావు, శేఖర్, ఆక్కారిబాబు, తిరుమలేశం. మధు, హరిప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

దినసరి కూరగాయలు మార్కెట్ వేలం పాట

విశాలాంధ్ర -పలమనేరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో దినసరి వారపు చేపలు వేలంపాట నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు డిపాజిట్ అమౌంట్ చెల్లించి యాలంలో పాల్గొనవలెనని తెలిపారు. ఇందులో దినసరి కూరగాయల మార్కెట్ 16 లక్షల 25వేలు వారపు సంత 10. లక్షల 71వేలు 16 చాపల చెరువులు కుంటలు 5,20,500 వేలం పాటలో పాడి దక్కిం చుకున్నారు. వీరు2023-24 సంబంధించి బహిరంగ వేలంలో మొత్తం 32 లక్షల 16.వేల500 మున్సిపాలిటీకి ఆదాయం రావడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

నేటి నుంచి వరదరాజస్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -పలమనేరు : రూరల్ మండలం కూర్మాయి పంచాయతీలో వెలసిన శ్రీ కూర్మ వరద రాజ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి గురువారం వరకు 5 రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఆర్ వెంకట రామారెడ్డి తెలిపారు.ఆదివారం ఉదయం 9 గంటలకు ధ్వజా రోహణం కార్యక్రమంతో ప్రారంభమై సోమవారం కళ్యాణోత్సవం గరుడ ఉత్సవం మంగళవారం మడుగుతేరు బ్రహ్మ రథోత్సవం బుధవారం పుష్ప పల్లకి సేవ కోలాటములు పండరి భజనులు గురువారం వసంతోత్సవం శయనోత్సవములతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు కావున భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఓ ప్రకటనలో తెలిపారు.

స్క్రిప్ట్ చదవడం మానీ వాస్తవాలు తెలుసుకోని మాట్లాడు

- మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గం పరిధిలోని పులిచర్ల మండలం కొత్తపేట బహిరంగ సభలో శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండలం ఎంపీపీ భాస్కర్ రెడ్డి నియోజక వర్గ పరిశీలిక్కులు జింక చలపతి వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి తో పాటు పార్టీ నాయకులతో కలిసి శనివారం రోజున పట్టణంలోని జే ఎం డి కళ్యాణమండపం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చేసుకోవడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన వారి ప్రభుత్వం హయాంలో నియోజకవర్గ పరిధిలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పుకొని నారా లోకేష్ ముందుకు వెళితే బాగుంటుంది కానీ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి మా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై మాపై వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిది కాదని హితవు పలికారు అసత్యాలు మాట్లాడితే ప్రజల్లో మనుగడ సాధించలేవని రాబోయే రోజుల్లో గ్రహించి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు 30 సంవత్సరాల కాలం మీ పార్టీ నాయకులే నియోజకవర్గ పరిధిలో అధికారంలో ఉండడం జరిగిందని ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని ప్రజలు మా నాయ కులు చిత్తూరు జిల్లా పెద్దాయన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మూడు పర్యాయాలు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు గతంలో మా నాయకులు బైపాస్ రోడ్డును ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని ముందుకు వెళితే తెలుగుదేశం పార్టీ అడ్డుకోవడం జరిగిందని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మా మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టణ పరిధిలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి ఆర్టీసీ డిపోను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు నీ వెంట ఉన్న మీ పార్టీ నాయకులుకు కూడా మా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నాయని పార్టీలకు కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు నియోజకవర్గ పరిధిలో వందల కోట్లు వెచ్చించి రోడ్లు వేయడంతో పాటు సచివాలయాలు ఆరోగ్య కేంద్రాలు వ్యవసాయ కేంద్రాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసి ప్రజా పాలన అందిస్తున్నామన్నారు గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజవర్గ పరిధిలో నీటిప్రాజెక్టులు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు సాగునీరు అందించిన ఘనత మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డికి దక్కుతుందని తెలిపారు మీ ప్రభుత్వం వస్తే నియోజకవర్గం లో ఏమి చేస్తారు ప్రజలుకు చెప్పి ప్రజా మనుషులు గెలవాలి తప్ప ఇకనైనా స్క్రిప్ట్ చదివేది మాని ప్రజా క్షేత్రంలో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని తెలుపుతున్నాను అన్నారు మీరు చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్ర రెడ్డి యాదవ్ జయ రామ్ రెడ్డి రాగానే పల్లి బాబు రెడ్డి చెంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి రమణ సుబ్రహ్మణ్యం అంజన్న సురేంద్ర రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎలక్షన్ టిడిపి పరిశీలకులుగా మేక ఆనంద్ సాగర్ నియామకం

విశాలాంధ్ర - పుంగనూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ టిడిపి పరిశీలకులుగా మేక ఆనంద్ సాగర్ ను పార్టీ అధిష్టానం నియమించడం జరిగింది ఆయన శనివారం రోజున నారా లోకేష్ యువగలం పాదయాత్ర యువతతో ముఖాముఖి కార్యక్రమం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. టిడిపి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్ నాయుడు తెలుగు యువత ఉపాధ్యక్షులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

సమర్థవంతంగా కౌంటింగ్ నిర్వహించాలి: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : శాసనమండలి ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో ఈ నెల 16న నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ పర్సనల్స్ పూర్తి అవగాహన ఏర్పరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు..శనివారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 16 న ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలఓట్లలెక్కింపు ప్రక్రియ కు సంబం ధించి తిరుపతి, అన్నమయ్య,చిత్తూరు జిల్లాలకు సంబం ధించి కౌంటింగ్ పర్స నల్స్ గా విధులు నిర్వర్తించేందుకు ఎంపిక చేసిన వారికి ఏ ఆర్ ఓ మరియు డిఆర్ఓఎన్.రాజశేఖర్ పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు భారతఎన్నికలసంఘం వారి ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ ను క్షుణ్ణంగా చది వి అర్థం చేసుకొని పూర్తి అవగాహననుఏర్పరుచుకోవాలన్నారు..ఈనెల 10వ తేదీన మరోమారు ఆర్ వి ఎస్ కాలేజీ నందు శిక్షణ తరగతులను నిర్వహించడం జరు గుతుందనితెలిపారు. ఏ ఆర్ ఓ మరియు డిఆర్ఓ మాట్లాడు తూ శాసలిమండలి ఓట్ల లెక్కిం పుప్ర క్రియ కు విధులు కేటాయిం చిన అధికారులు కౌంటింగ్ మ్యానువల్ పై అవగాహన పెంచు కోవాల్సిన అవసరం కలదన్నారు.రిటైర్డ్ ఏ జే సీ మరియు మాస్టర్ ట్రైనర్ వి ఆర్ చంద్ర మౌళి మాట్లాడుతూ శాసనమండలి ఓట్ల లెక్కింపుప్రక్రియ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా అవగాహన కల్పిస్తూ పట్టభద్రులు, ఉపా ధ్యాయుల ఓట్ల లెక్కింపు కు ఏర్పా టు చేసిన ప్రతి టేబు ల్ కు సిబ్బంది ఉంటారని, కౌంటింగ్ పర్సనల్స్ కౌంటింగ్ కేంద్రంలోనిమొబైల్స్, పెన్ను ను తీసుకొని వెళ్ళడానికిఅనుమతి లేదని తెలిపారు.. ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రాధమికం గా మొదట పోస్టల్ బ్యాలెట్ అనంతరం బ్యాలెట్ పేపర్లను కట్టగా కట్టి పోలింగ్ స్టేషన్ ల వారీ గా డ్రమ్స్ ఇన్చార్జికి అప్పగించిన తరు వాత పోస్టల్ బ్యాలె ట్ పేపర్లు మరియు పోలింగ్ స్టేషన్స్ వారీ గా కట్టలు కట్టిన బ్యాలెట్ పేపర్లు ను మొత్తం కలిపి అభ్య ర్థుల వారీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందన్నా రు.కౌంటింగ్ మాన్యు వల్ లోని ప్రతి లైన్ ను క్షుణ్ణంగా చదివి కౌంటింగ్ పర్సనల్స్ అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల లో తిరుపతి డి ఆర్ ఓ.శ్రీనివాసరావ్,జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి,చిత్తూరు, నగరి, కుప్పం, పలమనేరు మదనపల్లె,సూళ్లూరుపేట,శ్రీకాళహస్తి గూడూరు ఆర్డీఓలు రేణుకా,సుజన, శివయ్య,మురళి, చంద్ర ముని రాణార్, రామారావు, కిరణ్ కుమార్,జి ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి కౌంటింగ్ పర్సనల్స్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పై మహిళలకు అవగాహన అవసరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కరుణ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: పిల్లలకు బాల్యం లోనే విద్యా బుద్ధులు అలవాటు చేసి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే మహత్తర కార్యాన్ని అంగన్వాడీ టీచర్ లు నిర్వర్తిస్తున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ తెలిపారు. శనివారం చిత్తూరు కొంగారెడ్డిపల్లి లోని ఐసిడిఎస్ కార్యాలయంలో మరియు గిరింపేట జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ టీచర్లతో మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఈ నెల 4 వ తేది నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. మహిళా చట్టాల పై మహిళలకు అవ గాహన ప్రధానమని, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పిల్లలకు చిన్నతనంలోనే ఆటపాట లతో విద్యను పరిచయం చేస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. మన దేశం లో మహిళల రక్షణ కొరకు ఎన్నో చర్యలు చేపట్టడం జరిగిం దని తెలిపారు. మన రాష్ట్రం లో వన్ స్టాప్ సెంటర్ లు మరియు దిశా యాప్ ను మహిళల రక్షణ కొరకు అభివృద్ధి చేయడం జరిగిం దన్నారు. మన దేశంలోని స్త్రీలకు సహనం ఎక్కువని, మహిళల కారణంగా సమాజంలో కుటుంబ వ్యవస్థ నిలబడుతోందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకోవడం కారణంగా మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి సమాజం లో వారిని ముందుకు నడిపించడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీచర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు శాశ్వత తాగునీటి సరఫరా పథకం పనులు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ -చిత్తూరు : చిత్తూరు నగరానికి శాశ్వత తాగునీటి సరఫరా పథకానికి సంబంధించిన డబ్ల్యూటీపి (నీటి శుద్ధీకరణ ప్లాంట్) నిర్మాణ పనులను నగర కమిషనర్ జె అరుణ పరిశీలించారు. శనివారం ఉదయం కమిషనర్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి దామలచెరువు వద్దనున్న అడవిపల్లె రిజర్వాయర్, డబ్ల్యూటీపి (నీటి శుద్ధీకరణ ప్లాంట్) నిర్మాణ పనులను పరిశీలించారు. అమృత్ పథకంలో భాగంగా చిత్తూరు నగరానికి శాశ్వత తాగునీటిని సరఫరా కోసం రూ.271 కోట్లతో జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును ఇంజనీరింగ్ అధికారులు, కేఎల్ఎస్ఆర్ ఏజెన్సీ ప్రతినిధులను అడిగి తెలుసు కున్నారు. అడవిపల్లె రిజర్వాయర్ నుంచి గ్రావిటీ ద్వారా నీటిని డబ్ల్యూటీపీ సరఫరా చేస్తారు. ఇక్కడ నీటిని శుద్ధి చేసి పైప్ లైన్ ద్వారా చిత్తూరు నగరానికి తీసుకొస్తారు. నగరంలోని పైప్లైన్ పనులు వేగంగా జరుగుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. పను లను రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సి.గోపాల్ రెడ్డి, డీఈహెచ్ఈవో పుష్పగిరి నాయక్, ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఆదానీలోటు పూడ్చేందుకే వంటగ్యాస్ పెంపుదల

పెరిగిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ - నగరి : సీపీఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్ భాష డిమాండ్. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో వంటగ సిలిండర్ రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గింది లేదన్నారు 2014 సంవత్సరంలో 410 రూపాయలు ఉన్న సిలిండర్ను నేడు 1150 రూపాయలకు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని ఘాటుగా విమర్శించారు బేరల్ రేటు తగ్గిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గకపోగా వంట గ్యాస్ వినియోగదారుల విపరీతంగా పెరగడంతో ఇదే లాభాలను గుర్తించిన నరేంద్ర మోడీ ప్రతిసారీ 50 రూపాయలకు తగ్గకుండా పెంచుకుంటూ పోవడాన్ని తప్పుపట్టారు గత ప్రభుత్వాలు వంట గ్యాస్ ధరలను కేవలం నాలుగు రూపాయలు ఐదు రూపాయలు మాత్రమే పెంచేవారని బరితెగించిన నరేంద్ర మోడీ మాత్రం కార్పొరేట్ కనుసన్నల్లో వాళ్ళ ఆలోచన కనుగొనంగా వాళ్ళ మెప్పు పొందే పద్ధతులలో ప్రతిసారి 50 రూపాయలకు తక్కువ లేకుండా పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో ఎలక్ట్రికల్ బైక్ రేట్లు కూడా అమాంతంగా పెరిగిపోవడంతో పేదలు ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతా ఉన్నది. కొనుగోలు శక్తి కూడా పడిపోతున్నది నేడు పెంచిన వంటగ్యాస్ ధరను తగ్గించకపోతే దేశ ప్రజలు మోడీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు . మహిళా అభ్యున్నతే బిజెపి అభ్యున్నత అని చెప్పి ప్రగల్భాలు పలికే మోడీ మహిళల కంట కన్నీరు తీసుకొస్తున్నాడని వారు ఆవేదన చెందారు నిత్యవసర సరుకుల ధరలు కొనలేక తినలేక బాధలు పడుతుంటే మహిళా కంట కన్నీరు మరింత తెప్పించడానికి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి మహిళలకు మోయలేని భారాన్ని నెత్తిన పెడుతున్నాడని మండిపడ్డారు అత్యధిక శాతం మహిళా ఓటర్లతో గద్దెకెక్కిన అన్ని ప్రభుత్వాలు మహిళల పట్ల చిన్నచూపు చూడడం మంచిది కాదన్నారు రానున్న రోజుల్లో మళ్లీ మట్టి పొయ్యిలు వెతుక్కోవాల్సిన దుస్థితి రాబోతున్నదని ఆ పొయ్యిలకు కట్టెలు కూడా దొరకలేకుండా మోడీ చేసేసి ఇప్పుడు సిలిండర్లో పెంచుకుంటూ పోతూ జనాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నాడని ఈ మోసం ఎంతో కాలం నిలవదని హు రానున్న 2024 ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని మహిళలు గద్దె దింపుతారని హెచ్చరిం చారు సీపీఐ పార్టీ నాయకులు వాలం భాష విజయ్ కుమార్ శేఖర్ సతీష్, బుజ్జీ ప్రజా సంఘాల నాయకులు సత్తార్ అహ్మద్ సారావ్ అలీ ఏసుదాసుతదితరులు పాల్గొన్నారు .

మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే అర్హత నారా లోకేష్ లేదు

- యువతను మభ్యపెట్టడానికి యువగళం పాదయాత్ర
- ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్ విమర్శలు

విశాలాంధ్ర - చౌడేపల్లె : అనునిత్యం ప్రజల శ్రేయస్సుకై పరితపించే మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించే అర్హత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి లేదని,ఆయన చేస్తున్నది యువమోసగళం పాదయాత్ర అని చౌడేపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్ విమర్శించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర జరుగుతు న్నదని,ఇందులో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ముఖ్యంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురించి,ఈ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత నారా లోకేష్ కి లేదన్నారు.30 సంవత్సరాల కాలంలో మీ నాన్న చంద్రబాబు పుంగనూరు నియోజకవర్గాన్ని అట్టడుగునపెడితే,గత 3 సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపిన ఘనత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిదేనని కొనియాడారు2014లో మీ నాన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటానికి ఇచ్చిన 600ల అపద్ధప్పు హామీలలో ఈ రాష్ట్ర యువకులకి ఇంటికో ఉద్యోగం లేదా నిరుద్యోగ భృతి అని తప్పుడు హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నీకు మాత్రం మంత్రి ఉద్యోగం ఇచ్చి రాష్ట్ర యువకులను మోసం చేసిన ఘనత మీ నాయన చంద్రబాబుది కాదా అని ప్రశ్నించారు.ఇదే నేపథ్యంలో నారా లోకేష్ రాష్ట్ర యువకులకు పాదయాత్రలో క్షమాపణ చెప్పాలని కళ్యాణ్ భరత్ డిమాండ్ చేశారు.పుంగనూరు నియోజకవర్గానికి ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఇచ్చి ప్రజల దాహార్తి తీర్చటం అయితే నేమి,రవాణా సౌకర్యాల కొరకు బైపాస్ రోడ్లను వేయించిన మరియు నిరుద్యోగులకు ఉద్యోగలు ఇప్పించిన ఘనత రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురించి తప్పుగా మాట్లాడితే ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ శ్రీరాములు,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జయచంద్రా,ఇర్ఫాన్,జోగి చంద్ర,యుగంధర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి - కేసు నమోదు..

విశాలాంధ్ర - వి. కోట : మండల పరిధిలోని కొంగాటం పంచాయతీ పడిగలకుప్పం గ్రామంలో రఘురామి రెడ్డి భార్య విమలమ్మ (55)అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాగా మృతురాలి అక్క చెల్లెళ్ల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొన్న పోలీసులు మృతి పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే పడిగలకుప్పం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కి నలుగురు కుమార్తెలు కొడుకులు లేక పోవడంతో రెండవ కుమార్తె అయిన మృతురాలు విమలమ్మ ను వివాహానంతరం ఇంట్లోనే ఉంచుకున్నారు. మిగిలిన ముగ్గురు కుమార్తెలు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు లో స్థిరపడ్డారు. వీరికి కొంగాటం లో ఆస్తులున్నాయి. విమలమ్మ తండ్రి కృష్ణారెడ్డి గత మూడు సంవత్సరాల క్రితం చనిపోయినట్లు తెలుస్తోంది. అయితే విమలమ్మ కుమారుడైన ప్రశాంత్ రెడ్డి కొంత భూమిని అమ్ముకున్నాడంటూ అనుమానంతో బెంగళూరు నుండి వచ్చిన మృతురాలి అక్క చెల్లెళ్లు మృతురాలు విమలమ్మను నీ కొడుకు ఆస్తులను అమ్ముకుంటున్నారని నిలదీశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి వద్దకు పంచాయతీ కని బయలు దేరారు. ఆయితే పంచాయతీ కి ముగ్గురు మాత్రమే వెళ్లగా విమలమ్మ వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా తన ఇంట్లో ఉరివేసుకొని విగతజీవిగ మారింది. మనస్తాపానికి గురై ఆత్మహత్య కు పాల్పడిందో లేక మరేదైనా జరిగిందో పోలీసుల దర్యాప్తులో తేలాల్సిఉంది.

లోకేష్బాబు కోసం ముస్లిం సోదరులు ప్రార్థన

విశాలాంధ్ర - కార్వేటినగరం : నారా లోకేష్ బాబు పాదయాత్ర సవ్యంగా జరగాలంటూ శనివారం కార్వేటినగరంలోని ప్రసిద్ధ గాంచిన దర్గాలో తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి హమీద్ బాషాపై అక్రమ కేసులు పెట్టి ఆటోను సిజ్ చేశారని ముస్లిం సోదరులు షకీల్ అలీ, చిత్తూరు పార్లమెంట్ ఆర్గనైజోంగ్ సెకరెటరీ ఎస్.కే షబ్బీర్, జీడి నెల్లూరు బిసి సేల్ అధ్యక్షులు రవియాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సంధాని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. పాదయాత్ర విజయవంతంగా జరగాలని, నూరే ళ్లు ఉండాలని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేపట్టారు.ఈ కార్యక్ర మంలో మండల ఉప అధ్యక్షులు సోము, సబీర్, జిలాని బాషా,బాషా, పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు ఓటు వేసి గెలిపించండి అని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు శనివారం ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా పాలసముద్రం మండలంలోని క్లస్టర్ 11 యూనిట్ 37 లో గల పట్టాభద్రులను కలసి ఆయన టిడిపి చేసిన అభివృద్ధిని వివరిస్తూ తెలుగు దేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు రాష్ట్రంలో రామ రాజ్యం పోయి రాక్షస రాజ్యం వచ్చిందని ఈ రాక్షస ప్రభుత్వాన్ని జరగబోయే ఎన్నికల్లో తరిమి కొట్టి చంద్రన్న ప్రభుత్వాన్ని తీసుకొని వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేంద్రన్ బూత్ కన్వీనర్ అరుణ్ నాదన్ నాయకులు కేశవ నాయుడు మధు నాయుడు భక్తవత్సలంనాయుడునాగరత్నంనాయుడుతదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు: పాలసముద్రం మండలంలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని శనివారం నాడు తాసిల్దార్ బాబు ఎస్సై సురేష్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కట్టుది ట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని అన్నారు అదేవిధంగా వచ్చిన ఓటర్లకు తాగునీటి సౌకర్యాలు ఓటర్లకు కనీస అవసరాలు తీర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

6న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 6 తేదీ సోమవారం నాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చినట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు ఈ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరుగుతుందని ఈ సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు వార్డు నెంబర్లు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆమె అన్నారు. ఈనెల 6న మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఉన్నట్లు ఎంపీడీవో విద్యావతి తెలిపారు ఈ సమావేశం ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉన్నట్లు ఆమె అన్నారు.

పోలింగ్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర -చిత్తూరు: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సంబంధించి మెటీరియల్ శనివారం సాయంత్రం చిత్తూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి నియోజకవర్గంలోని ఆర్డీవో కార్యాలయానికి తరలించారు . జిల్లా ప్రజా పరి షత్ కార్యాలయంలో ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యా యుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13న జరగనున్న పోలింగ్ నిర్వహణలో భాగంగా పోలింగ్ మెటీరియల్ ను జిల్లా జాయింట్ కలెక్టర్, ఎ ఆర్ ఓ మరియు డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, పోలింగ్ మెటీరియల్ పంపిణీ నోడల్ ఆఫీసర్ మరియు జెడ్పి సిఈఓప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆర్ డిఓలు,తహసీల్దార్లకు పోలింగ్ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూమార్చి 13న నిర్వ హించే ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గాల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ ఓ కులశేఖర్, చిత్తూరు ఆర్డీఓ రేణుక, తహసిల్దార్లు పాల్గొన్నారు.

సచివాలయాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

... జెడ్పీ చైర్మన్...

విశాలాంధ్ర-వి.కోట: సచివాలయాలలో సిబ్బంది అన్ని సమ యాల్లో ప్రజలకు అందు బాటులో ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారు లకు సక్రమంగా అందేలా చూడాలని ఉమ్మడి చిత్తూరు జిల్లాల పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన సొంత మండలం వి. కోట లోని ముదరందొడ్డి, ఎస్. బండపల్లి, బోయచిన్నాగనపల్లి, ఓగు, బైరుపల్లి పంచాయతీల్లో పర్యటి ంచారు. ఈ సందర్భంగా సచివాలయాలలో ఆకస్మిక తనిఖీ చేశారు సిబ్బంది హాజరు, సి.ఎల్, మూవ్మెంట్ రిజిస్టర్లతో పాటు సచి వాలయ సర్వీస్ స్పందన రిజిస్టర్లను పరిశీలించారు.సచివాలయంలో అంది స్తున్న సేవల గురించి సమీక్షించారు.అనంతరం ముదరందొడ్డి, చిన్నాగన పల్లి, నడిపేపల్లి, నడమ ంత్రం, వీ. జి. తోపు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న ఆహారాన్ని పరిశీలిం చారు, పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ ల సర్పంచులు దామోదర్, జయప్ప, నీలమ్మ, వైస్ ఎంపిపి లక్ష్మణ్ రెడ్డి , కన్వీనర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకుంటే దిగుబడి సాధించవచ్చు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : రైతులు ముందు జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడి సాధించవచ్చునని వ్యవసాయ సంచాలకులు గోపాల్ టీ వి నాగపద్మజి తెలిపారు పాలసముద్రం మండల పరిధిలో శనివారం నాడు పలు వేరుశనగ పొలాలను వరి చెరుకు పంట పొలాలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ వేరుశెనగ తోటకు ఆకుపచ్చ పురుగు లద్ది పురుగు బెడద ఎక్కువగా ఉందని అదేవిధంగా వరిలో వయ్యారి భామ మొక్కలు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని అదేవిధంగా వేరు చెనగ పొలం చుట్టూ మొక్కజొన్న జొన్న ఆరుసార్లు వేసుకుంటే పురుగుల ఉధృతి తగ్గుతుందని ఆమె అన్నారు వీటికి ఏ మందులు వాడాలో స్థానిక వ్యవ సాయ అధికారులను సంప్రదించి వారి సూచనలు నివారణ చర్యలు చేపట్ట వచ్చునని ఆమన్నారు వ్యవసాయ అధికారులు ఎప్పుడు రైతులకు అందుబా టులో ఉంటారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం చేస్తున్న టిడిపి

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు ప్రకాశం నెల్లూరు పట్టబద్రుల నియోజక వర్గ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఇంటింటా ప్రచారానికి శ్రీకారం ఉంటుంది.శనివారం చిత్తూరు మండలం ముట్టుకూరు. తా లంబేడు. గువ్వకల్లో గ్రామపంచాయతీ నందు పట్టబద్రు లు. అభ్యర్థి కలిచెర్ల శ్రీకాంత్ కు అమూల్యమైన ఓట్లను మొదటి ప్రాధాన్యత ఓటుగా వేయ లని. ఓటర్లకు కరపత్రాలు మరుయు. మోడల్ బ్యాలెట్ పేప ర్లు అందిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిత్తూర్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్య లయ కార్యదర్శి మోహన్ రాజ్. మండల పార్టీ అధ్యక్షులు శశి కార్ బాబు. క్రిస్ట్ యన్ సెల్ అధ్యక్షులు చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మేష క్. తెలుగుదేశం పార్టీ నాయకులు రాజ. మైకేల్. లవి య. చిట్టి బాబూ నాయుడు.ప్రకాష్. ప్రిన్స్. మురళి. నాయకం. సురేశ్.మని. కంద స్వామి. మూర్తి.మోహన్. బాజి. లాజర్. తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

జూన్ 8 నుండి జూన్ 14 వరకు చెంగాలమ్మ బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్ర తమిళ ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు మే 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ దువ్వూరు బాల చంద్రారెడ్డి శనివారం దేవస్థాన ప్రాంగణం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం ఉదయం పట్టణంలోని పెద్దలు లతో బ్రహ్మోత్సవ నిర్వహణకు సంబంధించి వారి సూచనలను సలహాలను తెలుసుకునేందుకు ఆలయ ప్రాంగణము నందు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సమావేశంలో పట్టణంలోని ప్రముఖులు పెద్దలు అందరూ పాల్గొని బ్రహ్మోత్సవ నిర్వహణలో ఎలా జరపాలి అనే విషయంపై వారి సలహాలు సూచనలు అభిప్రాయాలు తెలియ జేయవలసిందిగా ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. మే 26వ తేదీ తొలి చాటింపు, జూన్ రెండవ తేదీ రెండవ చాటింపు, జూన్ 4వ తేదీ అగండలం వెలిగించుట, జూన్ 8వ తేదీ గురువారం బలిహరణ, జూన్ 9వ తేదీ సుడిమాను ప్రతిష్ట, సుల్లు ఉత్సవం (అశ్వవాహన గ్రామోత్సవం) జూన్ 10వ తేదీ శనివారం సుల్లు ఉత్సవం(మహిషాసుర మర్దన గ్రామోత్సవం) జూన్11వ తేదీ ఆదివారం సుల్లు ఉత్సవం(నంది వాహనం గ్రామోత్సవం) జూన్12వ తేదీ సోమవారం తెప్పోత్సవం (బ్రహ్మోత్సవం) జూన్ 13వ తేదీ మంగళవారం సేయనసేవ (గ్రామోత్సవం) జూన్14వ తేదీ బుధవారం పుష్ప పల్లకి సేవ జూన్ 15వ తేదీ బుధవారం సుడిమాను దింపుట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కావున ఆంధ్ర తమిళనాడు కర్ణాటక తెలంగాణ అమ్మవారి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిను దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావా లని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అది కారి ఆళ్ల శ్రీనివాసులురెడ్డి పాలక మండల సభ్యులు తరలపూడి సురేష్, ముప్పాళ్ళ చంద్రశేఖర్ రెడ్డి, బండి సునీత, ఓలేటి సత్యం, ఎం ఎం ఎం పద్మజ, వైయస్సా ర్సీపి నాయకులు కళ్ళత్తూరుశేఖర్రెడ్డి,కళ్ళత్తూరురామ్మోహన్రెడ్డి,జనార్దన్రెడ్డితదితరులుపాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యం :విక్రమ్శాలీ

డా. బషీర్స్ తపస్య పాఠశాలలో స్పోర్ట్స్ డే

విశాలాంధ్ర - రేణిగుంట : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని తపస్య పాఠశాల అధినేత విక్రమ్ శాలీ తెలిపారు. డా. బషీర్స్ తపస్య పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ డే ను తిరుపతి తారకరామా స్టేడియంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. తపస్య పాఠశాల అధినేత విక్రమ్ శాలీ క్రీడల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రమ్ శాలీమాటాడుతూ రన్నింగ్ రేస్, కోకో, షాట్ పుట్, లాంగ్ జంప్ మొదలైన క్రీడల్లో ప్రీ ప్రైమరీ నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందురు ఎంతో ఉత్సహం గా పాల్గొన్నా రన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని, క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉత్సహం పొందవచ్చు అని తెలియజేసారు. క్రీడల్లో గెలుపొం దిన విజేత విద్యార్థుల కు విక్రమ్ శాలీ బహుమతులు ప్రధానము చేశారు. ఈ కార్యక్రంలో అకడమీక్ డైరెక్టర్ కె. అనూష, ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ఖాన్, మాధవి , విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

నాడు నేడులో అంగన్వాడి భవనాల మరమత్తు పనులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో పలు అంగన్వాడి భవనాల మరమత్తు పనులు కొనసాగుతున్నాయి.సత్యవేడు స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కొన్ని అంగన్వాడి భవనాలు మరమ్మతుకు గురయ్యాయి .ఈ నేపథ్యంలో వీటిని బాగు చేయడానికి అవసరమైన నిధుల కోసం ఐసిడిఎస్ అధికారులు ప్రతిపాదనలు పంపడంతో నాడు నేడు రెండవ విడతలో నిధులు మంజూరయ్యాయి.ఇందులో భాగంగానే మండల పరిధిలోని వెంకటరాజుల కండ్రిగ అంగన్వాడి భావన మరమ్మత్తు పనులకు గాను 5 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు స్థానిక ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి పేర్కొన్నారు.ఇందులో రెండున్నర లక్ష రూపాయల వరకు మరమత్తు పనుల కోసం,మిగిలిన సొమ్ము పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు,ఫర్నిచర్ ఇతర వస్తువులను కొనుగోలు చేయడానికి వినియోగించనున్నారు.ప్రస్తుతం వెంకటరాజుల కండ్రిగ అంగన్వాడి భవన మరమత్తు పనులు సర వేగంగా కొనసాగుతున్నాయి.ఇప్పటికే అంగన్వాడి భవనంలో అడుగుభాగం టైల్స్ తో పటిష్టం చేయడం జరిగింది.ఇంకా పైకప్పు స్లాబ్ లీకేజీ కాకుండా మరమత్తు చేయడంతో పాటు కిటికీలు తలుపులను బాబు చేయడం,రంగులు ఇటువంటి పనులు జరగాల్సి ఉన్నట్టు సంబంధిత ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి చెప్పారు. పనులు స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు.

ఎమ్మెల్సి అభ్యర్థి శ్రీకాంత్ని గెలుపుకై ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ టిడిపి నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజగవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు శ్రీకాళహస్తి ఇన్చార్జి బొజ్జల వెంకట్ సుధీర్ రెడ్డి పరిశీలకులు ఏడుకొండలు అధ్యక్షతన టిడిపి యువ నాయకులు సత్రవాడ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదిన జరగబోవు ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారం చేపట్టారు. సందర్భంగా పానగల్ నందు నిర్వహిం చిన ప్రచారంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి ప్రథమ ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కంట రమేష్, ప్రకాష్ నాయుడు, మోహన్ గౌడ్, అర్ముగం, మునిశేఖర, గుణశేఖర్, గణేష్, లోకనాథం, మణికంఠ, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థ పురోగతికి కృషి చేయండి

- రూరల్ ఇ. ఇ. వాసు రెడ్డి

విశాలాంధ్ర- పాకాల : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి సంస్థ పురోగతికి కృషి చేయాలని రూరల్ ఇ. ఇ. వాసురెడ్డి తెలిపారు . శనివారం స్థానిక పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో లైన్ మేన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాసు రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేసి సంస్థ ను ప్రజలకు మరింత చేరువ చేయాలని తెలిపారు. అలాగే పేరుకుపోయిన బకాయిల వసూ ళ్లపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్ మెన్లు, అసిస్టెంట్ లైన్ మేన్లు లకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఇ నరేంద్ర , ఏఇ లు జనార్ధన్ రావు, ప్రశాంత్ , ఏ ఏ ఓ నాగేంద్ర,లైన్ఇన్స్పెక్టర్లుతులసి ప్రసాద్, మనోహర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: డాక్టర్ సుకుమార్

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక రెడ్డి రెడ్డి కాలనీ శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలి టీ హాస్పిటల్ నందు శ్రీ రాళ్లపల్లి రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శని వారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సీనియర్ సిటిజన్స్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి మనిషి తన జీవితంలో ఆరోగ్యం కోసం శ్రద్ధ తీసుకున్నప్పుడే జబ్బుల బారిన పడకుండా కాపాడు కోవచ్చని, ప్రతిరోజు వ్యాయామంతో పాటు, సమతుల్య ఆహారం తీసుకుంటే షుగర్, బిపి జ బ్బుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ వైద్య శిబిరం నందు సుమారు 50 మందికి పైగా షుగర్, బిపి మరియు కీళ్ల నొప్పులకు ఉచి తంగా పరీక్షలు చేసి సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ నిఖిలేష్,, డాక్టర్ నవీన్, డాక్టర్ హిమబిందు, ఫిజియోథెరపీ డాక్టర్ సునీత, సు జాత,పార్వతి, సతీష్, సోమశేఖర్, మహేష్, సిస్టర్ గీతిక తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీఅభ్యర్థులను గెలిపించండి

సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శిలు పి.మురళి, వి.నాగరాజు పిలుపు

విశాలాంధ - తిరుపతి : ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డిలను గెలిపించండి అంటూ బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో సీపీఐ. సిపిఎం .ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సందర్భంగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల, కార్మికుల, కష్టజీవుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నిరంతరం పోరాడారని అన్నారు. గతంలో మూడుసార్లు పిడిఎఫ్ అభ్యర్థులను పట్టభద్రులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, మేధావులు గెలిపించారు అని అన్నారు. శాసనమండలిలో వీళ్లు ఉద్యోగులు నిరుద్యోగులు సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తమ గళాన్ని వినిపించారని అన్నారు. మార్చి 13వ తేదీ జరుగుతున్న ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కార్మిక వర్గానికి, ఉద్యోగులకి, మేధావులకు, వామపక్ష పార్టీలకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి జనార్ధన్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శికత్తి రవి సీపీఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య సీపీఐ. సీపీఎం మండల నాయకులు యన్.రమణయ్య.టి.బాల గురవయ్య. చెంచమ్మ . షణ్ముఖ%శీ% తిరుపాలు చిన్న గురవయ్య. రమణయ్య.తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీఅభ్యర్థులను గెలిపించండి : సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చి నాయుడుకండ్రిగ : ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డిలను గెలిపించాలి మండల కేంద్రంలో శనివారం సీపీఐ. సిపిఎం .ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల, కార్మికుల, కష్టజీవుల సమస్యలపై పిడిఎఫ్ ,ఎమె ల్సీ అభ్యర్థులు నిరంతరం పోరాడారు ఎన్నో సమస్యలు పరిష్కరించారు,గతంలో మూడుసార్లు పిడిఎఫ్ అభ్యర్థులను పట్టభద్రు లు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, మేధావులు గెలిపించి వారిని శాసనమండలిలో వీళ్లు ఉద్యోగులు నిరుద్యోగులు సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తమ గళాన్ని వినిపించారు, మార్చి 13వ తేదీ జరుగుతున్న ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కార్మిక వర్గానికి, ఉద్యోగులకి, మేధావులకు, వామపక్ష పార్టీలకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి జనార్ధన్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శికత్తి రవి సీపీఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, మండల నాయకులు చెంచమ్మ . షణ్ముఖం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించుకోవాలి

విశాలాంధ్ర- సత్యవేడు: వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉన్నట్టు సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.ఎన్నికల ప్రచార భాగంగా శనివారం ఆయన వైఎస్ఆర్సిపి మండల నాయకులు, మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పుదుకుప్పం ,అంబాకం,మదనంబేడు తదితర ప్రాంతాల్లో పర్యటించారు.స్థానిక ప్రజా ప్రతినిధులను, సచివాలయ సచివాలయ కన్వీనర్లను కలుసుకొని కరపత్రాలను,ఓటర్ లిస్టు అందించారు.ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ ప్రకారం ఓటు నమోదు చేసుకున్న వారందరినీ తప్పనిసరిగా కలిసి ఓటును అభ్యర్థించాల న్నారు. ముఖ్యంగా ఆయా సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు,సర్పంచులు దీనిపై బాధ్యత తీసుకోవాలన్నారు.ఎమ్మెల్సీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి విజయం సాధించేలా ఇప్పటి నుంచే పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నా రు.ప్రతి ఓటర్ ను కలిసి కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించాలన్నారు.అంతకు మునుపు పుదుకుప్పం ఎంపీటీసీ సరవన,మాజీ ఎంపిటిసి సెల్వం, ఆంబకం సర్పంచ్ కనకరాజ్,మధనంబేడు సర్పంచ్ శివరంజని వెంకటేశ్వర్లు,సచివాలయ కన్వీనర్ ఆనంద్ తదితరులను కలిసి కరపత్రాలు పంపిణీతో పాటు ఎన్నికల ప్రచార వ్యూహాలను చర్చించారు.

మండలంలోనిమర్రిమంద టిడిపి నుండి వలసల జోరు

విశాలాంధ్ర - ఏర్పేడు : 30 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీకి విశేష సేవలందించిన సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ ఓసురు కిష్టప్ప మొదలియార్ అలియాస్ వరదయ్య నేడు 04 వ తేదీన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో తమ అనుచరులతో కలసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి మర్రిమందకు చేసిన విశేష అభివృద్ధికి ఆకర్షితులై మరియు జగనన్న నవరత్నాల పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, జగనన్న వచ్చాకే తాను టిడిపి నాయకుడైన సరే తమ కుమారుడికి సచివాలయం ఉద్యోగం వచ్చిందని, ఇలాంటి ముఖ్యమంత్రికి సహకరిస్తున్నటువంటి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కి తామంతా అండగా ఉండి మరొకసారి శాసనసభ్యునిగా గెలిపించుకుంటామని వరదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డి.జె. సుధీర్ కుమార్, వైస్ సర్పంచ్ కందనూరు మణి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు తరుగు జయప్రకాష్, వార్డు మెంబర్లు ఏడం మోహనకృష్ణ, సురకాని లింగయ్య, ఆస్తిని హేమాద్రి, శివ, వెంకటముని, రాజీవ్, వంశీకృష్ణ, శేఖర్ మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయమే లక్ష్యం: వైసీపీ

విశాలాంధ్ర - గూడూరు : ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. చంద్రశేఖర్ రెడ్డిల విజయమే లక్ష్యంగా పనిచేయాలని గూడూరు వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని శనివారం కోనేటి మిట్ట, వాముల మిట్ట, ఐసిఎస్ రోడ్డు, కోత రూము, తదితర ప్రాంతాలలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్ల ఇంటికి వెళ్లి ఈ నెల 13న జరగనున్న పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపి బలపరిచిన అభ్యర్థులు పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి, పర్వ తరెడ్డి చంద్రశేఖర్లను గెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిన విజయకుమార్ మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి జగనన్న వెంట నడిచి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ కోట మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో ఏ సమస్య ఎదురైనా సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో పోరాటం సాగించి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరిత పించే వ్యక్తిగా మంచి పేరు, ప్రఖ్యాతలు గడించిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి జగన్మోహన్ రెడ్డి పార్టీలో మంచి గుర్తింపు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్, కోదండ రామాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ తాళ్లూరు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బట్టా గోపి యాదవ్, వైసీపీ సీనియర్ నాయకులు దగ్గోలు సురేంద్రబాబు, వార్డు కన్వీనర్ గుణకల దామోదర్, షేక్ తాజుద్దీన్, గృహ సారథులు రాయప్ప తేజ, యం లక్ష్మణరావు ,టి జే. మార్క్, డి. వృద్వి పుష్పలేటి కిరణ్ కుమార్.వైసీపీ సోషల్ మీడియా గూడూరు టౌన్ కన్వీనర్ జి. హేమచండ్, వార్డు కన్వీనర్లు గృహసారధులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిశంకరలో ఘనంగా ప్రారంభమైన జెఎన్టీయు క్రీడా పోటీలు



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయు క్రీడా పోటీలను మాజీ చైర్మన్ ఏపీఐఐసీ పి. కృష్ణయ్య, క్రీడా సెక్రటరీ బి. జోజి రెడ్డి చేతుల మీదుగా క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ పరిధిలోని 50 కళాశాలల నుండి 1500 మంది విద్యార్థులు వారి కళాశాల జెండాలతో ఆదిశంకర మైదానంలో మార్చ్ పాస్ట్ ను కనుల విందుగా చేశారు. అనంతరం క్యారాక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పి. కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం ఉన్న మానసిక ఒత్తుడులు నుండి ఉపశమనం పొందాలంటే క్రీడా కార్యక్రమాలను ఆయా కళాశాలలు తప్పని సరిగా ప్రోత్స హించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా యూనివర్సిటీ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. క్రీడలతో విద్యార్థులు తమ మానసిక, శరీర దృఢత్వాన్ని పెంపొందించుకుని జీవితకాలం ఆరోగ్యాంగా ఉండటానికి ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఆదిశంకర కళాశాలల యాజమాన్యం ఈ క్రీడా కార్యక్రమాన్ని ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు తమ కళాశాలలో నిర్వహించడం గొప్ప విషయమని ఆయన యాజమాన్యం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్, ప్రిన్సిపాల్, పీడి, ఎఓ, అధ్యాపక బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు కంచర్ల శ్రీకాంత్ కు వేయండి

మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ పట్టభద్రుల టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం గూడూరు పట్టణంలోని 5వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు అయితాబత్తుల ఆనంద్ రావు, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.గూడూరు పట్టణంలో శనివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ మెంబర్, మయూరి స్వీట్స్, బేకరి, వనజా కృష్ణ కళ్యాణ మండపం అధినేత రొటేరియన్ డాక్టర్ బి.శ్యామసుందరరావు దాతృత్వంతో శనివారం గూడూరు పట్టణం గమళ్లపాలెంలో ఉన్న ఓం సాయిరామ్ ఛారిటబుల్ ట్రస్ట్ వసతి గృహంలోని వృద్ధులకు మధ్యాహ్నం భోజనం, స్వీట్స్ ను అందించారు. ఈ కార్యక్రమానికి మానవత అధ్యక్షుడు కలికి జనార్ధన్ రెడ్డి, మానవత చైర్మన్ రోటేరియన్ బి.దశరథరామి రెడ్డి,దాత మయూరి శ్యామ్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు హాజరైనారు.

చిరు వ్యాపారుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా మునేంద్ర - ప్రధాన కార్యదర్శిగా సర్దార్ శివ - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ

విశాలాంధ - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గూడూరు పట్టణం, విశ్రాంతి ఉద్యోగుల భవన్ నందు తిరుపతి జిల్లా చిరు వ్యాపారుల ప్రథమ మహాసభలు నిర్వహించడం జరిగిందని ఈ మహాసభలలో ఈ కింది నిర్ణయాలను తీర్మానించడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ తెలిపారు.- గేట్ వసూళ్లను పూర్తిగా నిషేధించాలి.- మునిసిపల్ పోలీసుల నుండి రక్షణ కల్పిం చాలి.- గుర్తింపు కార్డులు వెండింగ్ సర్టిఫికెట్స్ ఇవ్వాలి.- స్వనిధి రుణాలు రూ " 50 వేలు మంజూరు చేయాలి.- జన సంచారం ఉన్న ప్రదేశాలలో మౌళిక సదుపాయాలతో కూడిన వెండింగ్ జోన్లు నిర్మించాలి.- నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్లలో షాపులు కేటాయించాలి.- తిరుపతి కాళహస్తి గూడూరు పట్టణాలలో నైట్ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయాలి.- ప్రతి నెల టౌన్ వెండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి.ఈ పై సమస్యల పరిష్కారం కొరకు వీధి వ్యాపారులు రాజీలేని పోరాటాలు నిర్వహించాలని మీరు చేస్తున్న పోరాటానికి ఏఐటియుసి అండగా ఉంటుందన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.గౌరవాధ్యక్షులుగా కే రాధాకృష్ణ, అధ్యక్షులుగా మునేంద్ర , ప్రధాన కార్యదర్శిగా సర్దార్ శివ, కోశాధికారిగా డి సరిత, ఉపాధ్యక్షులుగా ముద్దు కృష్ణ (చంద్రగిరి), తరుణ్ (సత్యవేడు), నజీర్ (పుత్తూరు), సహాయ కార్యదర్శిలు ఎం. శ్రీనివాసులు (తిరుపతి), మణి (సూళ్లూరుపేట), పి.మురళి (శ్రీకాళహస్తి), చాంద్ భాషా (గూడూరు) వీరితోపాటు ఎనిమిది మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

టిడిపి బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ను గెలిపించండి

విశాలాంధ్ర - ఏర్పేడు: 13వ తారీకు జరుగు పట్టభద్రులు శాసనమండలి ఎన్నికలు లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్కి మద్దతుగా ఏర్పేడు మండలంలో నాగంపల్లి దుర్గ పేరీ అముదూరు ఆమందూరు మేర్లపాక మన్నస ముద్రం గ్రామాల్లో ఇంటింటి కి వెళ్లి పట్టభద్రులను కలిసి కరపత్రాలను మోడల్ బ్యాలెట్లు అందజేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి విజయం చేకూర్చాల్సిందిగా చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది ఏర్పేడు వేశాశ్రయము డిగ్రీ కళాశాల నందు లెక్చరర్స్ ను కలిసి కరపత్రాలు అందించడమైనది రాష్ట్ర పార్టీ కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి యూనిట్ ఇన్చార్జులు చంద్రశేఖర్ నాయుడు మునయ్య పార్టీ నాయకులు రాచేటి సుబ్రహ్మణ్యం ప్రభాకర్ సుబ్బరామిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి కృష్ణవేణి కెవి రమణ సదా శివం వెంకట ముని ఎల్లమ్మ రమణారెడ్డి రవీందర్ రెడ్డి రెడ్డప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రాష్ట్ర కార్యదర్శి గురువారెడ్డి మాట్లాడుతూ రేపు 13వ తారీకు ఎన్నికల్లో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వానికి హెచ్చరిక లాగా మీ ఓటు ద్వారా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఈ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు చూపలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని అదే ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో దిగజారిందని కాబట్టి ఈ ప్రభుత్వానికి మీ యొక్క ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరడమైనది రాష్ట్ర పునర నిర్మాణం కొరకు మన కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఆదరించాలని ఓటర్లను విజ్ఞప్తి చేయడమైనది.

శ్రీకాళహస్తిలో 'బియ్యపు' కుటుంబ పాలన

నాకు హాని జరిగితే ఎమ్మెల్యేదే బాధ్యత - నాపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నిజమైన కార్యకర్తలకు అన్యాయం - వైసీపీ మాజీ పట్టణాధ్యక్షుడు కొట్టెడి మధుశేఖర్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుటుంబ పాలన సాగుతోం దనీ, నిజమైన వైసీపీ కార్యకర్తలకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందంటూ ఆ పార్టీ మాజీ పట్టణాధ్యక్షుడు కొట్టెడి మధుశేఖర్ ఆరోపించారు. కొట్టెడి మధు శేఖర్ స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శనివారం కుటుంబ సమేతంగా మీడి యా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాను వైసీపీకి, వైఎస్ కుటుంబానికి నిజమైన విధేయత కల్గిన కార్యకర్తనన్నారు. 1994లోనే 'వైఎస్సార్ యువసేన'ను స్థాపించి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డే స్వయంగా వైఎస్సార్ యువసేనను ప్రారంభించారని గుర్తు చేశారు. వైఎస్సార్ మరణానం తరం ఆయన కుమారుడు జగన్ కోసం కూడా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు తలపెట్టినట్లు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించినప్పుడు అప్పటి శ్రీకాళహస్తి నియో జకవర్గ ఇంచార్జి బియ్యపు మధుసూదన్ రెడ్డి అభ్యర్థన మేరకు పార్టీలో చేరాననీ, దాదాపు ఆరేళ్లపాటు పట్టణాధ్యక్షుడిగా పార్టీకి ఎనలేని సేవలు చేశానని గుర్తు చేశారు. అయితే 2019 ఎన్నికల ముందు తనకు అవమానాలు ఎదురు కావడంతో టిడిపిలో చేరినట్టు చెప్పారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యేగా మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి సొంత గూటికి చేరానని వివరించారు. అయినా తన పట్లఆయన వైఖరి ఏ మాత్రం మారలేదన్నారు. తనకిస్తామన్న పదవి, కేటాయిస్తామన్న కాంట్రాక్టు పనులు ఏవీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాలాగే వివక్షకు గురైన ఓ వైసీపీ సీనియర్ నేతతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడినందుకు తనపై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారని వాపోయారు. ఈ దాడి ఘటనపై స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి సదరు నిందితులపై కేసు నమోదు చేయించారనీ, అయితే నాలుగు నెలలు గడిచిపోతున్నా ఇప్పటివరకు వారిని అరెస్టు చేయలే దని మండిపడ్డారు. అంతేకాకుండా తనపై మరో మారు దాడి చేసేందుకు కుట్ర జరుగుతోందనీ, నాకూ, నా కుటుంబానికి హాని జరిగితే ఎమ్మెల్యేనే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తామంతా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి బొజ్జలపై కుటుంబ పాలన ఆరోపణలు చేయించారనీ, మరి ప్రస్తుత ఎమ్మెల్యేగా బియ్యపు చేస్తున్న పాలన ఏంటని ప్రశ్నించారు. తండ్రితో పాటు తనయలూ పాలన సాగిస్తున్నారనీ, భార్యా అత్తమామలది కూడా అదే దారన్నారు. నాయుడుపేటకు చెందిన ఓ వ్యక్తి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. పార్టీ కోసం ఒక్కరోజు కూడా కష్టపడని ఓ వ్యక్తికి(డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం), కనీసం పార్టీలో చేరకుండానే ఎమ్మెల్సీ పదవి అప్పజెప్పడం దేనికి సంకేతమన్నారు. పార్టీ కోసంఅహర్నిశలు కష్టపడి, లక్షలు ధారబోసుకున్న నిజమైన కార్యకర్తలను విస్మరించడం కాదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీసుకుంటున్న నిర్ణయాలు హేతుబద్ధంగా లేవనీ, అవి కాస్త కాపులను, బీసీలను పార్టీకి దూరం చేసేలా ఉన్నాయని హెచ్చరించారు. ఇకనైనా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నిజమైన కార్యకర్తలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు.

ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 2401, జెఐఎస్. తిమ్మయ్యరోడ్డు (కంటోన్మెంట్), పూనె-411 001.
కన్స్యూమర్ ఫైనాన్స్ డివిజన్: కొత్త నం.34, జి.ఎన్. చెట్టి రోడ్డు, టి.నగర్, చెన్నై-600 017
బ్రాంచ్ఆఫీస్: డి.నం. 19-8-112/బి5, 2వ అంతస్తు, ఎయిర్ బైపాస్ రోడ్డు, హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎదుట, తిరుపతి-517501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

అనుబంధం4- (సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు, 2002 నిబంధన 8 (1)కింద)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టంగా చెప్పబడునది) కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిగా దిగువసంతకందారు, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలు/హామీదారులకు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో ఈ కింద పేర్కొన్న బకాయిలను చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఎం/ఎస్. ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత(లు) భవిష్యత్తు వడ్డీతో బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు చట్టంలోని సెక్షన్ 13(4), నిబంధన 8 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తులను ఈ కింద రుణగ్రహీతలు / హామీదారులు పేర్లపై ప్రస్తావించిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనదని ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీ చేయడమైనది.ఈ యొక్క ఆస్తులకు సంబంధించి ఏవైనా ఒప్పందాలు ఈ కింద రుణగ్రహీతలపై ప్రస్తావించిన బకాయిలు మరియు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మరియు దానిపై వడ్డీకి గాను ఇండస్ ఇండ్ బ్యాంక్ ఛార్జికి లోబడి ఉండును. హామీగా పెట్టిన ఆస్తుల విమోచనకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ -13 యొక్క సబ్ సెక్షన్ (8) నియమాలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్రమ సంఖ్య	రుణగ్రహీత/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు / స్వాధీనత తేదీ	మొత్తం బకాయి
1	రుణగ్రహీత: (1) రమ్య తవనాతి సి/ఓ., రఘునాథ రెడ్డి, సహ-రుణగ్రహీతలు: (2) శ్రీ పి. సతీష్కుమార్ రెడ్డి, తండ్రి తులసీరామ్ రెడ్డి లోన్ అగ్రిమెంట్ నెం.: ఏఎస్టి05045ఎం	26.11.2021 / స్వాధీనత తేదీ: 02.03.2023	24.11.2021 నాటికి రూ.19,97,314/- (పంతొమ్మిది లక్షల తొంభై ఏడువేల మూడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు దానిపై భవిష్యత్తు వడ్డీ

తనఖాపెట్టిన ఆస్తి యొక్క వివరాలు:

ఎ షెడ్యూల్: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ నం.23, (ఇంతకుముందు ఎంఆర్ పల్లి గ్రామ పంచాయతీ 6వ వార్డు) ఉల్లిపట్టెడ (యానాది కాలనీ) నివాసిత ప్రదేశం, తిరుపతి గ్రామ ఏకౌంట్స్ సర్వే నం:290, ఎంఆర్ పల్లి గ్రామ పంచాయతీ తేదీ: 31.03.2010 నాటి బి.ఎ. నం.159/2010 ద్వారా ఆమోదించిన 350 చదరపు గజాల విస్తీర్ణపు భూమి మరియు భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఇ. ధనలక్ష్మి మరియు ఎం.రాజేంద్ర నాయుడు స్థలం; పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఎ.నీరజ స్థలం, దక్షిణ: గోవింద రెడ్డి మరియు ఎం. రాజేంద్ర నాయుడు స్థలం. తూరు నుంచి పడమర 72 అ॥లు లేదా 21.96 మీటర్లు, ఉత్తరం నుంచి దక్షిణం 43.9 అ॥లు లేదా 13.343 మీటర్లు. మొత్తం: 3150 చదరపు అడుగులు లేదా 350 చదరపు గజాలు.

బి షెడ్యూల్: సునీల్ టవర్స్లోని పైన పేర్కొన్న ఆవరణకు సంబంధించి ఉమ్మడి ఏరియాలు మరియు మౌలిక వసతులు వగైరా ఉపయోగించుకోవడానికి, అనుభవించడానికి ఉమ్మడి హక్కులతో పాటు పైన ఎషెడ్యూల్లో భాగంగా వ్యాపించియున్న 350 చదరపు గజాల నుంచి1/9 వ వంతు అనగా 38.88 చదరపు గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా మొత్తంగా.

సి షెడ్యూల్: సునీల్ టవర్స్ మొదటి అంతస్తులో ఉమ్మడి ప్రదేశంతో పాటు 1100 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో ఫ్లాట్ నం.4 మొత్తంగా. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణ: ఓపెన్ టు స్కై ఫర్నీచర్, ఫిక్చర్స్ మరియు తత్సంబంధ ఉపకరణాలతో పాటు పైన తెలిపిన నిర్మించిన భవనంతో కలిసి.

తేదీ : 02.03.2023
ప్రదేశము: తిరుపతి

సం/- అధీకృత అధికారి
ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున